


2015 జనవరి 12

## ఎగిరించే ప్రశిక్షకునితో దివ్య నేత్ర ఆత్మ యొక్క ఆత్మిక సంభాషణ

### స్మృతికి రావలసిన మొదటి విషయము

నేను నా కళ్ళు తెరిచిన మొదటి క్షణం, నేను ఒక ఆత్మ అని భావిస్తాను. నేను మధురమైన ఇంటి నుంచి, ఈ ప్రపంచానికి ప్రకాశం యొక్క వెలుగులు ఇవ్వడానికి వచ్చాను.

### నేను ఎవరు?

బాబా ద్వారా నాకు 'దివ్య నేత్రం' అనే బహుమతి లభించింది. ఈ చక్షువుల ద్వారా నేను మన్మతం, పరమతం మరియు శ్రీ మతం మధ్య వత్యాసాన్ని స్పష్టంగా చూడగలుగుతున్నాను. స్వయం సతో ప్రధానంగా అవడాన్ని నేను చూస్తున్నాను. దీనికి తోడు, ఆత్మలో ఇంకా మిగిలి ఉన్న రజో మరియు తమో గుణాల అంశాలను తెలుసుకుంటున్నాను.

### నేను ఎవరికి చెందుతాను?

బాబా తో ఆత్మ యొక్క సంభాషణ:

మధురమైన బాబా.. గుడ్ మోర్నింగ్..

ఈ ఆత్మిక దివ్య నేత్రం, అనే గిఫ్ట్ ఇచ్చినందుకు కృతజ్ఞతలు. ఈ నేత్రంతో మాయను దూరం నుంచే తెలుసుకోగలుగుతున్నాను. దివ్య నేత్రం మీద, మాయ యొక్క ప్రభావం పడడం వలన,

ఏ విషయమైన కటినంగా అనిపిస్తుందనే విషయం నాకు అర్థం అయింది.

అత్మలో బాబా యొక్క సంభాషణ:

మధురమైన పిల్లవాడా..లేచి నాతో కుర్చో...

ఈ దివ్య నేత్రం యొక్క గిఫ్ట్, పిల్లలైన మీకు ఒక ఆత్మిక విమానం. ఈ విమానం యొక్క స్విచ్ ను నొక్కడంతో, ఒక్క సెకండ్ లో, నీవు ఎక్కడికి వెళ్ళాలంటే అక్కడకి వెళ్ళవచ్చు. ఇది పవిత్ర సంకల్పాల యొక్క స్విచ్. శ్రేష్ఠ సంకల్పాల స్మృతి ద్వారా, ఈ స్విచ్ ను ఆన్ చెయ్యి మరియు వెంటనే ఏకరస స్థితి లోకి వెళ్ళు. ఒకవేళ నీ దివ్య నేత్రం మీద, కొంచం మాయ యొక్క ప్రభావం పడినా, నీ విమానం మంచి రీతిగా ఎగరలేదు. అప్పుడు నీ స్వమానం యొక్క సీట్లో కూర్చోకుండా అలజడిలోకి వచ్చేస్తావు, అప్పుడు లక్ష్యాన్ని చేరుకోలేవు.

## ప్రేరణ పొందుట:

నా మనస్సులో భౌతిక ఆలోచలను తీసివేసి.. మనస్సును శాంతి సాగరుడైన.. బాబా మీద ఏకాగ్రం చేస్తాను... బాబా నుంచి సేవ కొరకు పవిత్రమైన, ప్రేరణ కలిగించే సంకల్పాలను పొందుతున్నాను.

## బాబా నుంచి వరదానములను పొందుట:

సూక్ష్మ వతనంలో నా ఫరిస్తా స్వరూపాన్ని ధారణ చేస్తున్నాను.. బాబా యొక్క ప్రియమైన, పవిత్రమైన మరియు శక్తివంతమైన దృష్టి ద్వారా బాబా నాకు వరదానాలు ఇస్తున్నారు.

నీవు 'నాది' అనే శబ్దాన్ని త్యాగం చేసి, బంధనాల పంజరం నుంచి ముక్తుడిగా అవుతున్నావు. నీవు పంజరపు పిచ్చుక నుంచి ఫరిస్తాగా తయారయ్యావు మరియు స్నేహం, ప్రకాశం మరియు స్వతంత్రత అనే రెక్కలు కట్టుకుని పరమాత్మ గగన తలంలో, ఎత్తులో ఎగురుతున్నావు.

## బేహద్ సూక్ష సేవ (చివరి 15 నిమిషాలు..)

నేను పై వరదానాన్ని దాతగా అయ్యి ఈ ప్రపంచానికి ఇస్తున్నాను. నేను ఈ వరదానాన్ని బాబా నుంచి తీసుకుని ఈ మొత్తం ప్రపంచానికి నా శుభ సంకల్పాలతో బహుమతి రూపములో ఇస్తున్నాను... నా ఫరిస్తా స్వరూపంలో ఈ భూప్రపంచాన్ని చుట్టి వస్తూ ఆత్మలందరికి ఈ వరదానాన్ని ఇస్తున్నాను.

## నిద్రకు ఉపక్రమించే ముందు:

నేను శబ్దానికి అతీతమైన స్తితిలో స్తితమౌతున్నాను. ఈ రోజు నేను మానసికంగా కాని, భౌతికంగా కాని ఎవరికీ ఆకర్షితం కాలేదు కదా అని పరిశీలించుకుంటున్నాను. నేను ఎవరితోనైన అగౌరవంగా ప్రవర్తించానా? అని చెక్ చేసుకుంటున్నాను. ఒక వేళ అలా చేసి వుంటే బాబాకి చెబుతున్నాను.

ఏవైనా భౌతిక ఆకర్షణలకు లేదా స్వార్థ ప్రయోజనాలకు లోను కాలేదు కదా? ఈ రోజు నేను చేసిన కర్మలను చార్ట్ లో రాసి 30 నిమిషాల యోగం ద్వారా ఆ కర్మల యొక్క ప్రభావాన్ని తొలగిస్తున్నాను. నేను శుద్ధమైన మరియు నిర్మలమైన హృదయంతో నిద్రిస్తాను.